మనం
రంగారెడ్డి
వికారాబాద్ - మేడ్చల్
మంగళవారం | 21 | నవంబర్ | 2023 | పేజీలు : 5



# కారెక్కిన దండెం రాంరెడ్డి

కాంగ్రెస్‌కు గుడ్ బై
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు
ఆహ్వానించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 20 (మనం న్యూస్) : ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసల జాతర కొనసాగుతుంది. పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధికి మద్దతు తెలుపుతూ, స్వలాభం కోసం చేస్తున్న నీచ రాజకీయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్‌ను వీడి ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి పాటు 2 వేల మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారిని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధికి ఆకర్శితులై, తనకు మద్దతుగా పార్టీలోకి వచ్చిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇబ్రహీంపట్నంను దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, జరుగుతున్న అభివృద్ధి యజ్ఞంలో పార్టీలకతీతంగా ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# మంగళ సూత్రాలు తెంచిన సుధీర్‌రెడ్డికి ఓటుతోనే బుద్ధి చెప్పాలి



- నీతిమాలిన రాజకీయాలు కాదు.. నిబద్ధత కలిగిన రాజకీయాలే నా లక్ష్యం
- సుధీర్‌రెడ్డిని వ్యతిరేకిస్తే రౌడీషీటర్లు, సమర్థిస్తే పునీతులా..?
- సుధీర్‌రెడ్డి మేక వన్నె పులి
- మధుయాష్కికి ఎల్బీనగర్ ఇన్ని రోజులు ఎందుకు గుర్తుకు రాలేదు?
- అమ్ముడుపోయే గుణం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది
- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి

2

## సబితమ్మ గెలుపుకై ఇంటింటి ప్రచారం



రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 20 (మనం న్యూస్) : విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి గెలుపుకై నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ ఆధ్వర్యంలో ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద శర్మ మాట్లాడుతూ నియోజకవర్గం సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరా విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగు శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మంచిరెడ్డికి గ్రామ గ్రామాన ఘన స్వాగతం



ఇబ్రహీంపట్నం, నవంబర్ 20, మనం న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా యాచారం మండలంలోని మంతన్ గౌరెల్లి, కేసీ తాండ (బాను తాండ, మిసాల్ తాండ, నుర్సవత్ తాండ), మాల్, నల్లవెల్లి గ్రామాలలో రోడ్ షో నిర్వహించి గ్రామాల చౌరస్తాలలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రసంగించారు. మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే మంచిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. యాచారం మండలానికి కూతవేటు దూరంలో రీజనల్ రింగ్ రోడ్డు రాబోతుందని, ఇప్పటికే పలు గ్రామాలకు అనేక రోడ్లు కూడా వేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాల్లో సీఎం కేసీఆర్ - మిగతా 2లో..

## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లోకి చేరికలు



రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 20 (మనం న్యూస్) : మహేశ్వరం నియోజకవర్గంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుతున్నారని నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, ఆర్కే పురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, సాజీద్ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్‌లోని జూనియర్ ఎన్టీఆర్ నగర్ కాలనీ నుండి బిజెపి పార్టీలో పని చేస్తున్న గొడుగు కృష్ణ, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, బాబు భాయ్, ఎల్లేష్ గౌడ్, శ్రీనివాస్, సలాం, మొహమూద్, అక్బర్, సయ్యద్, రామ్, ప్రవీణ్, రాంబాబు పార్టీలో జాయిన్‌లో చేరినట్లు వారు తెలిపారు. రవీందర్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, శైలజా రెడ్డి,శంకర్ నాయక్,వల్లూరి రమేష్,రఫీక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మంచిరెడ్డికి గ్రామ గ్రామాన ఘన స్వాగతం

(మొదటిపేజీ తరువాయి)



మరిన్ని పథకాలు జోడించి మహిళలకు లబ్ధి చేరే విధంగా చూస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే అనేక కంపెనీలు ఏర్పాటయ్యాని, ఇంకా అంతర్జాతీయ కంపెనీ ఫాక్స్ కాన్ ఏర్పాటుతో వేల మందికి నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతూ మహిళలకు వంటగ్యాస్ 400కే ఇస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకే ఓటేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, బిఆర్ఎస్ పార్టీ మండలధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి పాశ్చ బాషా పిఎసీఎస్ డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## దూసుకుపోతున్న రాయబండి

- కత్తెర గుర్తుకు ఓటు వేయండి
- బిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీలను ఓడించండి
- అఖండ మెజార్టీతో గెలిపించండి

**రంగారెడ్డి బ్యూరో/ఎల్బీనగర్, నవంబర్ 20 (మనం న్యూస్) :** బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) అభ్యర్థి రాయబండి పాండురంగ చారి ప్రచారంలో దూసుకుపో తున్నారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలో డీవీఎం కాలేజీ నుండి ప్రారంభమై సిరీస్ లైన్, పోస్ట్ ఆఫీస్ లైన్, ఆర్టీసీ కాలనీ, మజీద్ లైన్, చంద్రపురి కాలనీ, సెంట్రల్ బ్యాంక్ కాలనీ, తదితరు బస్తీల్లో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రచారంలో భాగంగా కుల సంఘాల నాయకులు, సామాజిక వేత్తలు, మేధావులు, వృత్తిదారులు, విశ్వకర్మ సంఘ నాయకులు, రజక వృత్తిదారులు నాయకులు, నాయి బ్రాహ్మణ నాయకులు, ఎంబిసి నాయకులు, ఎస్సీ, ఎస్టీ నాయకులు, సబ్బండ వర్గాల నాయకులను కలిసి కత్తెర గుర్తుకు ఓటెయ్యండి.. పాండురంగ చారిని గెలిపించండి అనే నినాదంతో ముందుకు వెళ్ళడం జరిగింది. ముఖ్యంగా విశ్వకర్మ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి రామాచారి లు ఆహ్వానించి, శాలువలతో సత్కరించి, ఓటు మనదే, సీటు మనదే తప్పకుండా గెలుస్తావని ధైర్యం ఇచ్చారనీ పాండురంగాచారి తెలిపారు. రామాచారి ప్రచారంలో పాల్గొన్నారు. విశ్వకర్మ ప్లైవుడ్ హార్డ్వేర్ షాప్ యజమానులు కాసోజు బ్రహ్మచారి బ్రదర్స్, శ్రీ లక్ష్మి డెవలపర్స్ యజమాని గుండోజు బ్రహ్మచారి, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ లీడర్ భూపాల్ రెడ్డి, సంధ్యా క్లినిక్ డాక్టర్ అశోక్, ఎల్బీనగర్ డివిజన్ విశ్వకర్మ సంఘ అధ్యక్షులు పడకండి వెంకటాచారి, కాసోజుజనార్ధన్ చారి, తదితరులు కలిసి, కత్తెర గుర్తుకు ఓటు వేసి, వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొప్పు యాదయ్య, మోత్కూర్ మల్లాచారి, కరీంనగర్ నుండి సంఘనాయకులు నాంపల్లి శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు రామాచారి, శోభ రాణి, మట్టోజుస్వామి, ఎస్వి రాములు, జ్యోతి, భీమమ్మ, అయోధ్య, తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.




# మంగళ సూత్రాలు తెంచిన సుధీర్‌రెడ్డికి ఓటుతోనే బుద్ధి చెప్పాలి

**ఎల్‌బి నగర్, నవంబర్ 20, మనం న్యూస్ :** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన పార్టీ అభ్యర్థినైన తనను గెలిపించి, మహిళల మంగళ సూత్రాలు తెంచిన సుధీర్రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి కోరారు. సోమవారం వనస్థలిపురం, మన్సూరాబాద్, చైతన్యపురి డివిజన్లలో కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర్రెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, రంగా నర్సింహ్మాగుప్తతో కలిసి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాసేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన తాను గత 16 సంత్సరాలుగా నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నానన్నారు. సుధీర్రెడ్డి మాదిరిగా తాను నీతిమాలిన రాజకీయాలు చేయనని, నిబద్ధత కలిగిన రాజకీయాలు చేస్తానన్నారు. తనను విబేధించినపుడు రౌడీషీటర్ అయిన వ్యక్తులు తనను సమర్థిస్తే పునీతులుగా మారతారా అని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. సుధీర్‌రెడ్డి తీరును చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గు పడుతుందన్నారు. ఇతరులపై తప్పుడు ప్రచారం చేసే సుధీర్‌రెడ్డి, తన నిజ స్వరూపం గురించి మాట్లాడేతే మాత్రం సహించలేదన్నారు. వరలక్ష్మి వ్రతం రోజు మహిళల పుస్తెల తాళ్లు తెంపించిన దుర్మార్గుడు సుధీర్రెడ్డి అన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన బీజేపీ కావాలో, మహిళల మంగళ సూత్రాలు తెంచిన సుధీర్రెడ్డి కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. తన అవినీతి, అక్రమాలపై మాట్లాడే వారిపై దాడులు చేయించడం, వారిని భయభ్రాంతులకు గురి చేయడం సుధీర్రెడ్డి నైజమన్నారు. ఇతర పార్టీల వారిపైనే కాకుండా తన సొంత పార్టీ నాయకులపై కూడా దాడులు చేయించిన ఘనత సుధీర్రెడ్డిదన్నారు. ఎల్బీనగర్లో ఇక సుధీర్రెడ్డి రౌడీ పాలనకు చరమగీతం పాడి, సుపరిపాలన కొరకు బీజేపీకి ఓటు వేసి గెలిపించడానికి నియోజకవర్గ ప్రజలు సంసిద్ధులై ఉన్నారన్నారు. సుధీర్రెడ్డి మేక వన్నె పులి చర్యలను ఎల్బీనగర్ ప్రజలు గమనించారని, ఈ ఎన్నికల్లో అతనికి ఓటుతోనే తగిన బుద్ధి చెబుతారన్నారు. 2018లో సుధీర్రెడ్డిని గెలిపించి ఓడిపోయిన ఎల్బీనగర్ ప్రజలు, ఇప్పుడు అతడిని ఓడిరచి తాము గెలవాలనే కసితో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ప్రజలు నమ్మట్లేదన్నారు. కాంగ్రెస్ను గెలిపిస్తే పార్టీ మారకుండా ఉంటారనే గ్యారంటీ లేదన్నారు. ఇక్కడే పుట్టానని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఇన్ని రోజులు ఎల్బీనగర్ ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచిన సుధీర్రెడ్డి అధికార పార్టీకి అమ్ముడుపోయాడన్నారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్కు ఓటు వేస్తే అమ్ముడుపోరనే నమ్మకం లేదన్నారు. సుధీర్రెడ్డి, మధు యాస్కిలు ఇద్దరూ ఒక్క తాను ముక్కలే అన్నారు. ఒకవేళ మధు యాస్కి గెలిపిస్తే 2018లో సుధీర్రెడ్డి అమ్ముడు పోయిన రేటు కంటే ఎక్కువ రేటుకు అమ్ముడుపోతాడు తప్ప ప్రజల పక్షాన నిలవడన్నారు. అమ్ముడుపోవడమనేది గుణం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మ్యానిఫెస్టోల కంటే బీజేపీ మ్యానిఫెస్టోనే బాగుందనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. బీజేపీ మ్యానిఫెస్టోలో జీహెచ్ఎంసీ పరిధిలో వరదనీరు, డ్రైనేజి వ్యవస్థ ప్రక్షాళనకు ప్రాధాన్యతను ఇచ్చిన విషయాన్ని ఎల్బీనగర్ ప్రజలు గుర్తించాలన్నారు. వరదల వల్ల ఎక్కువ నష్టపోయేది, ఎక్కువ ఇబ్బందులు పడేది ఎల్బీనగర్ ప్రజలేనన్నారు. బీజేపీని గెలిపిస్తే వరదనీరు, డ్రైనేజి సమస్య శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.



**సుధీర్రెడ్డి అప్రజాస్వామికవాది : రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి**

తనను గెలిపించిన ప్రజల అభీష్టాలను, ఆకాంక్షలను పట్టించుకోని ఎమ్మెల్యే సుధీర్రెడ్డి, తన మాదిరిగానే ప్రజల మద్దతుతో గెలిచిన బీజేపీ కార్పొరేటర్ల పట్ల వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్రెడ్డి అన్నారు. ప్రజల తిరస్కారానికి గురైన తన భజనపరులను వెంట వేసుకుని తిరుగుతూ, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించకుండా బీజేపీ కార్పొరేటర్లను అవమానించిన తీరును నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ప్రజలు గమనించారన్నారు. పదవి, అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి అధికార పార్టీలోకి మారి ప్రజాతీర్పును అపహాస్యం చేసిన సుధీర్రెడ్డి, బీజేపీ కార్పొరేటర్లను ప్రజాప్రతినిధులుగా గుర్తించకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడన్నారు. నియంతలా వ్యవహరిస్తున్న అప్రజాస్వామికవాది అయిన సుధీర్రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పి, బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త రవీందర్గౌడ్, నూతి శ్రీనివాస్, కాటం క్రాంతిగౌడ్, అంజన్కుమార్గౌడ్, తడకమళ్ల విజయ్, రాథోడ్, విజయ కాలనీ అధ్యక్షులు భూపతిరెడ్డి, సతీష్గౌడ్, నవీన్, మోహన్రెడ్డి, హరీందర్రెడ్డి, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**మన్సూరాబాద్లో...**

మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డితో కలసి సామ రంగారెడ్డి పాదయాత్ర చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలకు సామ రంగారెడ్డికి మంగళ హారతులతో స్వాగతం పలికారు.

**చైతన్యపురిలో...**

చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహ్మాగుప్తతో కలసి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రదనీరు, డ్రైనేజి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# మల్‌రెడ్డిది ముగిసిన చరిత్ర

- నోముల దయానంద్ గౌడ్
- వాడవాడలా బిజెపికి బ్రహ్మరథం, దయానంద్ గౌడ్ గెలుపు ఖాయమే
- సాధు శ్రీనివాస్

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 20, మనం న్యూస్ :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ పెద్దఅంబర్పేట్ మునిసిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దయానంద్ గౌడ్ మాట్లాడుతూ 20 ఏళ్లక్రితం మల్‌రెడ్డి రంగారెడ్డిని చూసిన వాళ్లేవారు కాంగ్రెస్ కి ఓటు వేయరని, మల్‌రెడ్డి రంగారెడ్డిది ఇబ్రహీంపట్నంలో ముగిన చరిత్ర అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ ఏజెంట్లు ఉన్నారని, సగం మంది కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు కేసీఆర్ ఫండింగ్ చేస్తున్నారని అన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇప్పటికే వందల ఎకరాల భూములు కబ్జాపెట్టాడని అన్నారు. ఇటువంటి నేతలను మళ్ళీ మనం ఎన్నుకుంటే ఇబ్రహీంపట్నం మరో శతాబ్దకాలం వెనక్కి వెళ్తుందని అన్నారు. మోడీ సంక్షేమ పాలన మన రాష్ట్రంలో కావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాలని దానికోసం మనం బిజెపికి ఓటువేసి బారి మెజారిటీతో బీజేపీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పెద్ద అంబర్పేట్ మునిసిపాలిటీ అధ్యక్షులు సాధు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక్కడ కనీసం డ్రైనేజీ ఔట్ లెట్ లేదు,



ఐదేళ్ల కింద ఎన్నికల సమయంలో చేస్తామని హామీ ఇచ్చారు, కానీ ఇప్పటికీ దిక్కులేదు. మళ్ళీ అదే హామీతో మళ్ళీ ఓట్లకోసం వస్తున్నారు బీఆరెస్ నేతలు. చేస్తామని హామీ ఇచ్చిన మంచిరెడ్డి ఇప్పటికి పత్తా లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, ఎన్. యాదగిరి రెడ్డి, అర్జున్ రెడ్డి, అంజయ్య యాదవ్, తట్టి అన్నారం కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా స్పోక్స్ పర్సన్ బాల్ రెడ్డి, కార్యదర్శి ఘంటా ప్రభాకర్ రెడ్డి, షకీల్ మీర్జా, రాజిరెడ్డి, మధు గౌడ్, జగదీశ్ గౌడ్, పిల్లి శ్రీనివాస్ యాదవ్, సురుకంటి రామ్ రెడ్డి, తల్లోజు కృష్ణమాచారి, పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ సభను జయప్రదం చేయండి



**కోడంగల్ నవంబర్ 20 (మనం న్యూస్) :** ఈ నెల22న కోడంగల్‌లో నిర్వహించే కేసీఆర్ సభను జయప్రదం చేయాలని సిట్టింగ్ ఎమ్మెల్యే, బిఆర్ ఎస్ అభ్యర్థి పట్నం నరేం దర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కోడంగల్ పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు సమా వేశంలో కార్యకర్తల తో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని ప్రతితాండ, ప్రతి గ్రామంనుంచి యువతీయువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.. కోడ ంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గి పట్టణంలో నిర్వహించే బహిరంగ సభకు అధికసంఖ్యలో పాల్గొనాలని, మహిళలు బతుకమ్మ, బొడెమ్మలతో జాతర లాంటి వాతావరణం లో బిఆర్ ఎస్ శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకా ర్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ బొంరాస్ పేట్ మండలాధ్యక్షుడు కోట్లయాదగిరి, మండల ఎన్నికల ఇంఛార్జి కరాటే రాజు, మహేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, దేశ్యనాయక్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీ చేరికలు



**కోడంగల్ నవంబర్ 20 (మనం న్యూస్) :** కోడంగల్ నియో జకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం తుంకిమెట్ల గ్రామ యువకులు కాంగ్రెస్ ను వీడి బిఆర్ ఎస్ పార్టీ లో చేరా రు. తుంకిమెట్ల ఎంపిటిసి సభ్యులు తిరుపతయ్య, మరి యు గూని మల్లేష్ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నంనరే ందర్ రెడ్డి యువకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి గ్రామంలో గడప గడపకు ప్రచారంలో పాల్గొన్న

- బషీరాబాద్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ వాల్మీకి



**బషీరాబాద్ నవంబర్ 20 (మనం న్యూస్) :** బషీరాబాద్ మండలం లో మర్పల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యాని మనోహర్ రెడ్డి గెలిపించాలని మండల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ వాల్మీకి డోర్ టు డోర్ తిరుగుతూ 6 గ్యారెంటీ పథకాల గురించి కరపత్రాలు పంచుతూ జోరుగా ప్రచారం కొనసాగడం జరిగింది హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులకు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్గిలో ఇంటింటికి బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న విఠల్ రెడ్డి

- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు

**బషీరాబాద్ నవంబర్ 20 (మనం న్యూస్):** బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామంలో సోమవారం రోజు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని గెలి పించాలని ఇంటింటి ప్రచారంలోజీవన్గి ఎస్సీ కాలనీవాసులు బీఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకుడు విఠల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికి తిరుగుతూ బీఆ ర్ఎస్ ప్రభుత్వం చేసిన పథకాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ సంద ర్భంలో విట్టల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు చేయడం జరిగింది తాండూర్ నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అనేక అభివృద్ధి చేయడం జరిగింది ఇంకా చేసి చూపిస్తాడు కారు గుర్తుకు ఓ టు వేసి రెండవసారి భారీ మెజారితో గెలిపించాలని కోరడమైనది, ఈ కార్య క్రమంలో దస్తయ్య గౌడ్



నరేందర్ రెడ్డి బసప్ప భీమప్ప అంజిలప్ప గోపాల్ అం జిలప్ప దేవేంద్రప్ప ప్రభాకర్ బుజ్జప్ప వెంకటప్ప రాజు అరుణ్ మధు, నర్సింలు నాగప్ప ఈరప్ప రవి జీవన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



**కోటపల్లి నవంబర్ 20 (మనం న్యూస్) :** కోటపల్లి మండల్ కేంద్రంతో పాటు ఆయా గ్రామాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని అవినీతి పాలన అంతం కోసం కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత పాలకుల మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారెంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు, 500 గ్యాస్ సిలిండర్, 15వేల రూపాయలు రైతులకు, 10,000 వ్యవసాయ కూలీలకు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లను ఇల్లు లేని వారికి ప్రభుత్వ స్థలం, ఐదు లక్షల రూపాయలు ఇప్పిస్తామని, గడపడం గడపకు తిరుగుతూ వివరించారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు..

## గడప గడపకు బిజెపి జెండా

- సంక్షేమమే మా ఎజెండా.!!!
- ఎల్ బి నగర్ గడ్డ బీజేపీ అడ్డా!!!!

**ఎల్బి నగర్, నవంబర్ 20 (మనం న్యూస్) :** ఎల్బీనగర్ నియోజకవర్గం చం పాపేట్ డివిజన్ పరిధిలో మాధవ నగర్ కాలనీ లో బిజెపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి గడప గడపకు కమలం గుర్తు పై ఓటు వేసి బిజెపి అభ్య ర్థి సామ రంగారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బొడ్ల మల్లికార్జున్ శక్తి కేంద్రం ఇంచార్జ్ మాట్లాడుతూ గత వారం నుండి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తున్నదని ఔఆ నగర్ లో బీజేపీ ఘన



విజయం సాధిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో బిజెపికి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న మాధవ నగర్ కాలనీ వాసులు బొడ్ల మల్లికార్జున్, మనిపాల్ రెడ్డి, రంగారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, విజయ సేనారెడ్డి, శ్రీనివాస్, చంద్రమౌళి అధి క సంఖ్యలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి బిజెపి బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ్ గౌడ్, స

## నేడు మున్నూరు కాపు సంక్షేమ సంఘ ఆత్మీయ సమ్మేళనం



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 20 (మనం న్యూస్) :** మున్నూరు కాపు సంక్షేమ సంఘ దసరా, దీపావళి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ మంగళవారం ఎల్బీనగర్ చింతల కుంటలోని పల్లవి గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం ఉంటుంది అని మున్నూరు కాపు సంక్షేమ సంఘము ఫౌండర్ ప్రెసిడెంట్ పులిపాటి త్రివేది, అధ్యక్షుడు తోట సుదేష్ కుమార్( రాజు) తెలిపారు. సోమవారం ఆర్కేపురం లోనీ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దిల్సుక్నగర్ ,ఎల్బీనగర్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు ఉగాది ఉత్సవం, కిల్ల మైసమ్మ దేవాలయంలో బోనాల జాతర, దసరా, దీపావళి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ప్రతి ఏడాదిలాగానే ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పొన్నం లక్ష్మయ్య, ఎల్బీనగర్ ఎమ్మెల్యే ర సుధీర్ రెడ్డి, టి డబ్లు అర్ డి సి చైర్మన్ ప్రకాష్, హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుట్టం పురుషోత్తం, సంఘం సలహాదారులు కోట్ల శ్రీనివాస్, మిద్దెల జితేందర్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అనంతు, ట్రెజరీ అక్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 20 (మనం న్యూస్) :** ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి,ఇబ్రహీంపట్నం మండలంలోని జాజొన్ బాయి, మాన్యగూడ, పోల్కంపల్లి, ఎంగల్ గూడ, నాగన్ పల్లి గ్రామా లలో రోడ్ షో నిర్వహించి, గ్రామాల చౌరస్తాలలో ప్రసం గిం చిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి. మంచాల మండల కేంద్రానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.ఎంగల్ గూడ, నాగన్ పల్లి గ్రామాల నుండి కాంగ్రెస్ మరియు వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.వారికి మంచిరెడ్డి గులాబీల కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## మీ ఆశీర్వాదమే రోహిత్ రెడ్డి గెలుపునకు పునాది..

- మన ప్రాంత బిడ్డను గెలిపించుకుందాం..
- మాయ మాటలు నమ్మి ప్రజలు ఆగం కావొద్దు..
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి ఆర్తి రెడ్డి
- పట్టణంలో జోరుగా ప్రచారం



**వికారాబాద్, నవంబర్ 20,మనం ప్రతినిధి :**మీ ఆశీర్వాదంతోనే తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి ఆర్తి రెడ్డి కోరారు. సోమవారం తాండూరు పట్టణంలోని 6వ వార్డులో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తరుపున సతీమణి ఆర్తి రెడ్డి చేసిన ప్రచాన్ని వార్డు ప్రజలు ఆదరించారు. వార్డులో ఆర్తీ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ముసలి తాతలను, ముసలవ్వలతో పాటు ఇంటిల్లి పాదిని పలకరించి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ కరపత్రాలను పంచి కారు గుర్తును గుర్తించుకోవాలన్నారు. పెద్దలు ఆశీర్వాదంతో, యువకులు అభిమానంతో ఓటేసి ఎన్నికల్లో రోహిత్ రెడ్డికి భారీ మెజార్టీ అందించాలన్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మి దగా పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు సంగీత ఠాకూర్, కౌన్సిలర్ విజయదేవి, బీఆర్ఎస్ మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్నం నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం



**కోడంగల్ నవంబర్ 20మనం న్యూస్:**ఈనెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి కి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపి స్తామని బీఆర్ఎస్ మద్దూర్ మండల ముస్లిం మైనార్టీ నాయకు లు ధీమా వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మద్దూర్ మండల మైనార్టీ నాయకులు ఎండీ. నవాజ్,ఎండీ. చాంద్పాషా, లు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మై నారిటీలకు కట్టుబడి ఉందని వారు అన్నారు. అలాగే మైనా ర్టీలకు ఈద్గా నిర్మాణలు,తదితర అభివృద్ధి పనులు చేసిన ఘనత ఒక్క తెలంగాణ ప్రభుత్వానికె దక్కిందని అన్నారు. కాబట్టి అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి మా మండలానికి అభివృద్ధి చేసిన ఏకైక వ్యక్తి కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి అని వారు ధీమా వ్యక్తం చేశారు.అనంతరం ఈనెల 22 న కోస్గిలో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు హాబీబ్, సద్దాం, జబ్బార్, సమీ, ఖాన్ సాహెబ్,తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధి చేసిన నాయకుని వెంటే మేమంతా

- గడపగడపకు ఎన్నికల ప్రచారం



**కోటపల్లి నవంబర్ 20(మనం న్యూస్ ):** అభివృద్ధి చేసిన తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డినే మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని కోటపల్లి మండలం తో పాటు ఇందొల్, ఓగులాపూర్, అన్నాసాగర్, బుగ్గపురం, లింగంపల్లి నాయకులు అన్నారు. సోమవారం కోట్ పల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గతంలో ఎన్నడు లేని విధంగా తాండూరు నియోజకవర్గం తో పాటు అన్ని గ్రామాలు అభివృద్ధి చెందినాయని మరింత అభివృద్ధి చెందేందుకు మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటే గ్రామం రూపురేఖలు మారుస్తాడని ఇప్పటికే ఎన్నడు లేని విధంగా గ్రామం అభివృద్ధి జరిగిందని గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.- ఆనంద్ అన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం... మీతో నేను అనే కార్యక్రమంతో ప్రజల మధ్యనే ఉంటూ సమస్యలను తెలుసుకొని తీరుస్తూ ప్రజల మధ్య ఉన్న నాయకుడు డాక్టర్ మెతుకు ఆనంద్‌ను భారీ మెజారిటీతో గెలిపిం చుకుందామని కోటపల్లి మండల పార్టీ అధ్యక్షులు అనిల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని జిన్నారం, రామాపూర్ గ్రామాలలో స్థానిక నాయకులు మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ తలారి రాజు, బలవంత్, జిన్నారం ఎంపిటీసీ బందయ్యలతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. టిఆర్ఎస్ పార్టీ అమలుపరుస్తున్న పథకాలపై గడపగడపకు తిరుగుతూ అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు





ఓటు వేసి వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మోతుకు ఆనందును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అర్హులైన మహిళలకు 3000 భృతి, ఆ సరా పింఛన్లు పెంపు, రైతుబంధు పెంపు, గ్యాస్ సిలిండర్ తగ్గింపు వంటి అద్భు తమైన పథకాలను మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందన్నారు. ఎన్నికల వస్తేనే క ని పించే నాయకులు గ్రామాల్లోకి వచ్చి కల్లబల్లి మాటలు చెప్పే మాటలను ఎవరు నమ్మవద్దని, ప్రతిరోజు ప్రజల మధ్యనే ఉండే నాయకున్ని గెలిపించుకుం టే మన సమస్యలు అన్నారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో వికారాబాద్ గడ్డపై టిఆర్ఎస్ జండా ఎగరవేసేందుకు అందరు నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యాలాల మండల కేంద్రంలోని భారీ మెజార్టీతో గెలిపిస్తా

- ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ప్రచారం



**యాలాల్ నవంబర్ 20 (మనం న్యూస్):** శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని యాలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ కలిసి పెద్ద ఎత్తున ఇంటింటికి ప్రచారం సంగం కుర్తి గ్రామంలో నిర్వహించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరియు రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధిని మరియు టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ను వివరిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే పింఛన్ ను పెంచడం జరుగుతుంది, భూమిలేని నిరుపేదలకు కెసిఆర్ బీమా ఇవ్వడం జరుగుతుంది. అర్హులు అయిన మహిళలకు నెలకు 3000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. రైతుబంధు 16,000 రూపాయలకు పెంచడం జరుగుతుంది. గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకు ఇవ్వడం జరుగుతుంది. ఇలా చాలా పథకాలు అమలు చేస్తారు బిఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వివరిస్తూ ప్రజలను రోహిత్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్ సర్పంచ్ శ్రీలత అనంతయ్య కిష్టాపూర్ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ లాలూ ముదిరాజ్ గ్రామ ఉపసర్పంచ్ భారీ ఎత్తున గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమర్ధుడైన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని గెలిపించండి

- రూ.1670 కోట్లతో అభివృద్ధి చేశాడు మరింత చేస్తాడు..
- జెడ్పీటీసీ ప్రమోదిని

**వికారాబాద్, నవంబర్ 20, (మనం ప్రతినిధి) :** సమర్ధుడైన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని మరోసారి గెలిపించండి అని జెడ్పీటీసీ ప్రమోదిని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె సోమవారం రోజు బషీరాబాద్ మండలం బాబు నాయక్ తండా, తౌర్య నాయక్ తండా, పర్వత పల్లి గ్రామాల్లో ఆమె పర్యటించారు. పర్వత పల్లి గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఇంటి ఇంటికి తిరిగి బీ అర్ ఎస్ పథ కాలను ఆమె వివరించారు. రూ.1670 కోట్లతో అభివృద్ధి చేశాడు మరింత



చేస్తాడు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ని నమ్మితే మోస మోసపోతామని అభివృద్ధి లో పదే ండ్లు వెనక్కు వెళ్తామని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

# పార్టీలకు పాతర... జంపింగ్‌ల జాతర...!!

- జంపింగ్ లీడర్ల తీరుపై జనం ఉమ్మేస్తున్న
- స్వలాభం కోసం పార్టీలు మారుతూ
- విలువలు కోల్పోతున్న నాయకులు
- పూటకో పార్టీ మారుతూ.. తెగ హల్ చల్ చేస్తున్న కొందరు లీడర్లు...
- జంపింగ్ లీడర్లతో ఓటు బ్యాంకు పెరుగుతుందనీ భావిస్తున్న ఆయా పార్టీలు
- పార్టీలు మారే లీడర్లు చెబితే మేమెల్ల ఒట్టేస్తం.. ఫుల్ క్లారిటీతో ఉన్న జనం

**పెద్దేముల్ నవంబర్ 20(మనం న్యూస్ )** నమ్మిన సిద్ధాం తాలు రాజకీయ విలువలు ఆత్మాభిమానంతో కూడు కున్న దృకల్పి తానీ రాజ కీయ నాయ కులు వదిలేస్తున్న. స్వలాభం, అధి కారం డబ్బే పరమా వధి గా పార్టీలో మారుతు తమ వ్యక్తిగత విలువలనుది గజా ర్చుకుంటున్నారు. రోజుకో పా ర్టీ మారుస్తూనారు ఎవరు ఏ పా ర్టీలో ఉంటారో తెలియడం లేదు ఉద యం చూస్తే ఒక కండువా సాయంత్రం చూస్తే మరో కండు వాలు మారుస్తున్నారు లీడర్లు మారినంత మాత్రాన ఓటర్లు మారుతారని నమ్మకం లేదు ఓటర్లు మాత్రం ఎవరికి ఓటే యాలో ఫుల్ క్లారిటీతో ఉన్నారు ఈ నెల రోజుల్లో పెద్దేముల్ మండలంలో వందల సంఖ్యలలో పార్టీలు మారారు. రాజ కీయాల్లో ఉన్నామంటే అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీలు ఏనాడు ఆలోచన చేయని నాయకులు ఎన్నికల నేపథ్యంలో వ్యక్తిగత లబ్ధికే పెద్ద పీఠం వేస్తూ పార్టీలు ఫిర యిస్తున్నారు. వారి స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీలో చేరు తున్నారు కొందరైతే ఉదయం ఒక పార్టీలో మధ్యాహ్నము ఇంకో పార్టీ లో రాత్రి మరో పార్టీలో తిరుగుతు హల్చల్ చేస్తున్నారు మండల కేంద్రంలో అలాగే గ్రామాలలో చెప్పిన వారికే ఓటు వెయ్యాలనే పరిస్థితులు కనిపించడంలేదు కానీ నాయకులను తమ పార్టీలో చేర్చుకుంటే గ్రామాలలో ఒక చర్చ ప్రారంభమవుతుందన్న ఆలోచనతో పలు పార్టీ నాయకులు ఇలా కాప్పదుంకులు వేస్తున్నారు నాయకులకు ప్యాకేజీలు స మర్పిచుకుంటున్నారు డబ్బులు పదవులు ఎర వేసుకుంటూ ఆపరేషన్. ఆకర్ష నిర్వహిస్తున్నారు ప్రధాన పార్టీల్లో రోజుకు మందల సంఖ్యలో నాయకులు చేరుతున్నట్లు ఆయా పార్టీల నాయకులు ప్రకటించుకోవడమే గాక కండువాలు తెగ కప్పే ఇస్తున్నారు ప్రాంత అభివృద్ధి గాలికి వదిలేసి వ్యక్తిగత లబ్ధి కోసమే పార్టీ లు మారుతున్న నాయకుల తీరును ప్రజలు ఒక కంట కనిపె డుతూనే ఉన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్య ంత బలమైన ఆయుధమైన ఓటుతో ఇలాంటి నాయకులకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధమవుతున్నారు.

# కాంగ్రెస్ మాటలు నమ్మవద్దు..!

- హస్తం మెనిఫెస్టో జిమ్మిక్కే
- 24 గంటల కరెంటు కావాలంటే కేసీఆరే రావాలి
- బీఆర్ఎస్ సంక్షేమానికి అందరు పట్టం కట్టాలి
- తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
- తాండూరు మండలంలో ప్రజా ఆశీర్వాదయాత్ర





**వికారాబాద్, నవంబర్ 20, మనం ప్రతినిధి :** తాండూరు రూరల్, కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా చేసే పార్టీ అని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు మండలం అంతారం, నారాయణపూర్, వీర్ శెట్టిపల్లి, బిజ్వార్, బొంకూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వా దయాత్ర చేపట్టారు. ఆయా గ్రామాల్లో కొనసాగిన యాత్రలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామాల ప్రజలతో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కారులో సీఎం కేసీఆర్ సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేశారని అన్నారు. బీఆర్ఎస్ సర్కారు సహకారంతో తాండూరులో 30 ఏండ్లుగా చేయలేని అభివృద్ధిని చేయడం జరిగిందన్నారు. రూ.1670 కోట్లతో అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే తాండూరు నలువైలా నాలుగు లైన్ల రహదారులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ నేతలను నమ్మరాదన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో దరిద్రంగా మారిందన్నారు. అక్కడ ఐదు గ్యారెంటీలు అమలుకాలేక పోతున్నాయన్నారు. హస్తం పార్టీ మెనిఫెస్టో అధికారంలోకి రావాలని చేస్తున్న జిమ్మిక్కే అని విమర్శించారు. రైతులు, ప్రజలు కాంగ్రెస్ హామీలకు మోసపోయారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని నమ్మితో దగా పడడం ఖాయమన్నారు. ఇప్పటికే 57 మంది ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు జరిగాయన్నారు. వాళ్లకు అధికారం ఇస్తే తెలంగాణలో 24 గంటల విద్యుత్ ఉండదన్నారు. రైతులకు ఇబ్బందులు తప్పవన్నారు. కాళేశ్వరం నీళ్లు రావాలన్నా, రైతులకు 24 గంటల విద్యుత్ అందాలన్నా మరోసారి సీఎం కేసీఆర్ అధికారంలోకి రావాలన్నారు. తాండూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతున్నారు.యాత్రలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి డమ్మి ఈవీఎంలను ప్రదర్శిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, తాండూరు జెడ్పీటీసీ గౌడి మంజుల, వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రామ్ రెడ్డి. మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పటేల్, ఉమాశంకర్, రైతు సమితి కోఆర్డినేటర్ రాంలింగా రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, అంతారం సర్పంచ్ రాములు ఉప సర్పంచ్ జీవరత్నం డీలర్ ప్రకాష్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కారు జోరు..ప్రచార హోరు

- పెద్దేముల్‌లో గడప గడప ప్రచారం



**పెద్దేముల్, నవంబర్20(మనం న్యూస్):** తాండూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడడంతో పెద్దేముల్ లో కారు స్పీడు పెంచింది సోమవారం పెద్దేముల్ మండల పార్టీ అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్. పెద్దేముల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై నరసింహులు ఆధ్వర్యంలో యువకులు మహిళలతో కలిసి భారీ ర్యాలీగా వెళుతూ గడపగడప ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో ను ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగిచారు.ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాండూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డికి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం పెద్దేముల్ గ్రామానికి చెందిన ముదిరాజులు. ముదిరాజ్ సంఘం సభ్యులు మూకుమ్మడిగా తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డికి మద్దతిస్తున్నట్లు వారు తెలిపారు.ప్రచారంలో పాల్గొన్న నాయకులు పెద్దేముల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు డి వై ప్రసాద్. మండల ప్రధాన కార్యదర్శి రంగయ్య, మామిళ్ల వెంకట్.బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్, రవికాంత్, సీహెచ్ శ్రీనివాస్, కుమ్మరి విఠల్, మాణిక్యం, బంగ్ల రఘు, సత్తార్ ఖాన్, యాసీన్ కురేసి. దర్మీది.లక్ష్మప్ప. ధర్మీది.వెంకటయ్య, బందెప్ప, సిహెచ్.వెంకటేష్.నర్సింలు.యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

